అవ:—ఆ నాయిక నీ యందాసక్తురాలయి యున్నదని దూతి వైద్యునితో ననుచున్నది.

సీ. సరకుసేయక జననింద నారుస మొసఁగు
నీ కరస్పర్శ కభిలాష వివ్వటిల్ల
జ్వరము రమ్మని ప్రార్థించుఁ బాన్పుపఱచి
పంతకోని పాపమూ లేనుపాల్గొ గనుము. ౩౧

అవ:—నాయిక యొక్క సహచరి నాయకునితో ననుచున్నది.

గీ. చెమటఁ గ్రుక్కుచునున్నదీ చెలువమోము
కలికి క్రొంగ్రొత్త కేళుల కలసి సొలసి
తొడిగి బాణంబు మోపెట్టఁ దుంటవిల్తు
విల్లు పూఁదేనియల గాల్చు విధిఁ బ్రియుండ! ౩౨

అవ:—ఒకానొక విరహియనుకొనుచున్నాఁడు.

క. చెలిచప్పుఁగలది, చదురా,
ల్కులవతి, పొరుగింటి క్రొత్తకోడలు నన్నుం
గలసిన బ్రహ్మానందముఁ
దలఁతుఁ ద్వణప్రాయముని యెద యథార్థముగన్. ౩౩

అవ:—చిరవిరహార్తురాలగు నాయికతో నాయకుఁడనుచున్నాఁడు.

గీ. ఎడతెగక రాల బాష్పముల్ పడఁతి! నీదు
తెల్లఁబడి స్నిగ్ధమైనమైఁదీవ నాకు
దర్పకునిపూవుటమ్ముల దాహకోగ
మడఁచు శతధౌతమైన యాజ్యంబువోలె. ౩౪

వేఁడియూర్పుల నన్ను నొప్పింతు వేల ?
శబ్దవేధిస్మరుండు పూశరములఁబలె. ౮౫

అవ:— మొదటి నొకసంపన్నుఁడగు విటునిచేఁ బాలింపఁబడుచు నన్యుల కందరాక యతఁడు విడిచిపోఁగా సర్వజన సాధారణమైన యొక వేశ్యను గుఱించి యన్యాపదేశముగాఁ గవి యనుచున్నాఁడు.

గీ. తాల్చు పెనుకప్పసంబులుఁ దలధరించు
మానికంబులు నేవియుఁ గానరావు
కాళియభుజంగుఁడుత్యజించు కతన నిన్ను
యమున ! యందఱ కందుఁబాలైతి విపుడు. ౮౬

అవ:—ఒకఁడు తన నాయికా ప్రసన్నతను దెలుపుచున్నాఁడు.

గీ. బోఁటి నోరెత్తి రవ్వంతమాట నసక
యనుఁగు దళుకొత్తు క్రేగంటనైనఁ గనక
కాళ్లఁబడు మాత్రమురెత్తి కన్నువిల్తు
వారువముఁ బంజరమునుండి బైటఁద్రోలె. ౮౭

అవ:—విటీవిట యుగ్మముయొక్క చేష్టావిశేషమును వర్ణించుచున్నాఁడు.

గీ. పరిహసించుచుఁ జప్పట్లు చఱచుకొనుచుఁ
జూడఁ దమకంబునం దమ్ముఁ గోడెగాండ్రు
పయిఁబడుచు దానిత్రోపులు వడుచునొక్క
పడచుపిల్లను ముద్దాడుఁ బడుచువాఁడు. ౮౮

చెలువుపయి నెయ్యపుంజూపుఁ, జెలులయందు
గరువపుంజూపు విసరెఁ దత్క్షణమునందె. ౧౧౬

అవ— నాయకుఁడు నాయికతో ననుచున్నాఁడు.

గీ. అతివ! యీ గ్రీష్మకాలమం దతిశయిల్లు
చల్లఁదన మిచ్చుచున్న నీ చన్నులుండ
లాఁతిచెట్టుల శైత్యమేలా? యటంచుఁ
బాకుల నెపంబునం జుట్టఁబడియె సున్న. ౧౧౭

అవ— ఇతఁడు నా గుణబద్ధుఁడని విశ్వసింపకుము. అనియొకతె మరొకతె కన్యోక్తితో ననుచున్నది.

గీ. కాలిబందంబు వేసితిఁగా యటంచుఁ
దరుణి! వీడకు లీలాపతంగకంబు
అల్లిబిల్లిగనున్న నా యీయాయిచెట్ల
కొమ్మలకుఁజిక్కిఁ ద్రుటిని దారమ్ము ద్రెయ్యు. ౧౧౮

అవ— మదనవేదన సహింపరానిదని యొకతె తెలుపుచున్నది.

గీ. చెవ్వులుఊను మొత్తమునఁ జేసి చెవుడుపడఁగఁ
గనులు మెఱుపులఁ జీఁకట్లు గ్రమ్మకొనఁగఁ
బకులయెదుటనె మూర్ధ్నాడుఁదరుణి వీటునిఁ
బిడుగుకన్నను మరుతూపు బిట్టువేఁడి. ౧౧౯

అవ— ప్రణయకోపము దాల్చుచున్న నాయికతో సఖిపలుకును.

గీ. సతుల ధర్మంబులంద్రు ప్రసన్నభావ,
మూడిగము, లొంగుఁబాటును నుర్విఁ;గాని
వెలఁది! యలుకయు, రాచఠీవియును, బెంకె
తనమును విభూషణమ్ము సుందరులకెపుడు. ౧౨౦

అవ— గోరంటపూల సెజ్జయందు రతిఁదేలివచ్చిన నాయికతోఁ జెలికత్తె యనుచున్నది.

గీ. గంట్లువడె గోటినొక్కుల గబ్బిగుబ్బ
లంటుకొనె వీపునందు గోరంటపూలు
ఎడఁద నాఁటియునుచ్చిపోయినవొ? కఱకు
మఱుసి పూఁదూపులనఁ జెలీ! మొనసితీవు. ౧౦౫

అవ— అందఱభార్యలయందును సమభావముంపవలయునని యొకఁడొకని కుపదేశించుచున్నాఁడు.

గీ. చూపునవ్వు లాఘవంబొక్కసుదతిపైని;
గౌరవముఁజూపుదు మఱొక్క కాంతపైని;
విషమ భావంబుగలిగినవీవధంబు
వలెనుగాఁపురమిఁకను నుర్వ్యహాముసఖుఁడ ! ౧౦౬

అవ— ఆకస్మికముగ నేవచ్చి యెట్లాతఁడునన్నిట్లు చేసిపోయెనని పలుకుచున్న నాయికతోఁ జెలికత్తె యనుచున్నది.

క. పని లేదు దూతి; యాజ్ఞయుఁ
బని లే; దంజలి కటాక్షపాతంబులతోఁ
బని లేదు; కచగ్రహణమె!
కనఁగమరులమందుసొగసు కాండ్రకుఁ జెలియా! ౧౦౭

అవ— మన్మథావస్థయందేమియు గోచరింపదని యొకఁ డనుచున్నాఁడు.

గీ. మరునితూపులపింజు దగ్గఱకుఁదార్ప
వదలకయుమహావదీక్షను మదన కేళిఁ
దేలుచున్నను దంపతుల్ ద్రెస్సిపోక
ప్రిదులకయుమానపుంగ్రంథిపొదలునట్లె. ౧౦౮

అవ— అతఁడు నీకొఱకు రాఁగా స్థలములేక యాతనితో సంగమింప లేదా ? యనియడుగుచున్న చెలికత్తెతో స్థలము లేక కాదు. నాపతి నన్నువలచుఁ బోనీయకాఁపెనని నాయిక పలుకుచున్నది.

క. అమృత ప్రాయుండగునా
తమితాపతి హరించు నాదుతాపము మాఁగు
మ్మము మూఁలఁబరున్నను; జెలి
య ! మత్పతి నిశాజ్వరంబు నాననాఁపెఁ. ౨౦౫

అవ— చెలికత్తె నాయకునితో ననుచున్నది.

గీ. నాగని మెయిఁదోఁచు పులకలన్నొగులుఁ, దనదు
సీడఁగాంచియుఁ బొగలు, నానెలఁత రేయిఁ
గటికి చీఁకట్ల ముండ్ల డొంకలను దాఁటి
నిన్ను వెదకుచు వచ్చుచునున్నదోయి ! ౨౦౬

అవ— జూదమాడఁ గోరుచున్న నాయికతో నాయకుఁడనుచున్నాఁడు.

ఆ. వె. చిలుకపూఁటకాఁపు; శృంగారసంకథా
శ్రావణంబు శిశు ప్రతినదప్పు
గురు సమీపమందుఁ; బురుషాయితము పందె
మట్లయేని నెత్తమాడు మబల ! ౨౦౭

అవ:— తనఁజూచుచున్న యువతితో ననుచున్నాఁడు.

కం. పరసమ్మోహనమునకై
తరుణీ! దయమాలి వదలు త్వదపాంగక మే
డైఱ నాకర్ణాకృష్టమగు
శరంబువలెఁ జొచ్చెమానసము వెలలదిఁకఁకఁ. ౨౦౮

దడయ; నామాట నమ్మవే నడిగిచూడు
పడఁతి మైపూఁతయంటిన కడిమిచెట్లు. ౧౧౬

అవ—ఏమి యాలోచించుచుంటి? వను వయస్యునితో నొకఁడను చున్నాఁడు.

గీ. మున్నుగావజాలి, గబ్బిచన్దోయిఁ గేల
మూసి, తొడలను గటిబింబమునను గప్పి
ముడిచి పెదవులు దీపంబు ఫూత్కరించు
చెలువపైఁ బాఱియున్నది చిత్తమిపుడు. ౧౧౭

అవ—అన్యాంగనాసక్తుఁడై యటనటఁ దిరుగుచున్న తన నాయకునితో నాయిక యన్యోక్తితో ననుచున్నది.

గీ. తొలకరిఁ బరిత్యజించి యాలలితమైన
గిరినితంబంబు, నెదఁగన్న మెఱుఁగుఁబూని
జలదమా! సంచరింతువు చదలిపీధి
గాలిపోఁకెనె? యేమి యీ వాలకంబు? ౧౧౮

అవ:—ఒకతె పాంథునితో ననుచున్నది.

గీ. మెఱుఁగుఁ గత్తులుగొని భయంకరములగుచుఁ
గట్టడి మొగిళ్లు యోధల కరణిపీఁకఁ
జుట్టుకొనివచ్చె; నేటికిఁ జెట్టుక్రిందఁ?
బాంథుఁడా! పండుకొనుము మాపంచఁగోన. ౧౧౯

అవ—అన్యాంగనాసక్తుఁడగు నాయకునితో నాయిక చెలికత్తె యను చున్నది.

గీ. బలితమగు నూగులెత్తైన మొలయఁ గలుగు
పడుచు పిల్లయొకర్తుక బాహిరముగఁ

అవ—ఒకతెతో భోగించి వచ్చి రహస్యముగా నాయిక వెనుకఁబండిన నాయకునితో నాయిక పలుకుచున్నది.

గీ. ఓయి! వెన్నిచ్చిన నధర్మయుద్ధమునకుఁ
బూని వలరాజు వదలుతూపులను బోలి
నాదువీపున గ్రుచ్చెడు నీదు నూర్పు
లుల్లమును వ్రీల్చుచున్నవి పెల్లిదముగ. ౩౦౬

అవ—నాయికచెలికత్తె నాయకునితో ననుచున్నది.

గీ. ఎనుగు కోలఁదిని యొమ్మ మానుదతి రైక
పిగులుచున్నది కడు గుత్తమగుచు దినము;
కాని చెలువుండ! తొల్లింటి నీ నెలంత
పైని నెయ్యంబు ప్రిదులక పరగునట్లె! ౩౦౭

అవ—నాయికచెలికత్తె నాయకునితో ననుచున్నది.

ఆ. వె. తాపహారి వగుచు దగ్గఱఁ దిరుగుచుఁ
దాళవృంతకంబు వోలెఁ బ్రియుఁడ!
జిలుఁగు వలువఁబలెను చెలిమిన్న డెందంబు
మూఁగులాడఁ జేయుచుంటివోయి! ౩౦౮

అవ—నాయకుఁడు నాయికతో ననుచున్నాఁడు.

క. హృదయగుహాంతరాళము
సుదతీతిలకంబ! చొచ్చి సొంపిలుచుంత
ర్నదివై రసముల నార్ద్రత
నొదవింతువు వెలికిఁ దోఁపకున్నను నాకున్. ౩౦౯

అవ:—ఆమెపతివ్రతయని యనుచున్న యొకతెతో వేఱొకతె యను చున్నది.

క. తనపేరిఁగాంచి సాధ్వీ
జనతానామములనడిమి సరసులుహాస్యం
బొనరించుటెంత ? యూజ
వ్వని తానును నవ్వుకొను నవారితభంగిన్. 3_92

అవ—ఇచ్చటనుండి యేలలేచిపోవని గద్దించుచున్న జవ్వనితో యువకుఁ డనుచున్నాఁడు.

గీ. జగతిఁ జంబకశిల యాయసమును బోలె
దారి నడ తెంచుచున్నట్టి తరుణకోటి
దగ్గరకులాగి పొమ్మన్నఁ దరమెపోవ ?
వ్రేలుదురుగాని చూర్వట్టి వెలఁదిమిన్న ! 3_93

అవ—ఒకతె యొకనితో నన్యోక్తితో ననుచున్నది.

క. దమువం దూఱుచుఁ, డిట్టులు
వడుచుం, ద్రెంచుకొని కాలిబందము, సిగ్గున్
బిడియంబు విడిచియేటికిఁ
జెడఁదిరిగెదు పరులదొడ్లఁ జేలను? వృషభా ! 3_94

అవ—వర్షాకాలమందుఁ బ్రియురాలివదలి పరదేశమునకుఁ బోవుచున్న నాయకునితో నాయిక చెలికత్తె యనుచున్నది.

క. కరువలి మొగిళ్లకత్తికి
మెఱుంగులు తుఱంగలింప మిన్నిక్కలి వా
దరపట్టుచుండెఁ బాంథులఁ
జిఱిమి నుఱుముకొఱకె శైలశిఖరములందున్. 330

అవ—ఒకఁడు తన మిత్రునితో ననుచున్నాఁడు.

క. తన ప్రేలుచున్న కైశ్యం
బున నంటిన దుమ్ముదులిపి పోలఁతుక తమి వ
చ్చిన నాదుకాళ్ళఁ గన్ని
టను మొదటన్ నీటఁబిమ్మటన్ గొని కడిగెన్. ౩౩౧

అవ—తననాయకున కితరనాయక సాదృశ్యమును సహింపని యొకతె
యన్యోక్తితో మరొకతెతోననుచున్నది.

క. అతికించుకొనియ క్రుమ్మఱు
నతివనుదనఱొమ్మునందుహారి యని తమిమై
నితరులుసల్లొనరించినఁ
జతుర్భుజునిసాటిఁబొందఁజాలఁడు రే భువిన్ ? ౩౩౨

అవ—అతిమానవతియగు సామాన్యవనితతో సఖియనుచున్నది.

ఆ. వె. అలుకబిగిసడల్ప కలరువిల్తుఁడుబల్మిఁ
గదలఁజేయుచున్నఁ గదలఁబోవు
దర్పశిలనుబోలి; తరుణి! నిన్నెవ్వండు
తరుణుఁడింకవచ్చిపారలఁ జేయు ? ౩౩౩.

అవ—నాయిక యొక్క చెలికత్తె నాయకునితో ననుచున్నది.

ఆ. వె. కనకకాంతి దెసలఁ గన్నులపండువై
క్రమ్మఁగోఱ్కు లూర ముమ్మరముగఁ
జెలువుగొలుపుకలికిపులిగోరు పతకంబుఁ
బోలె నిన్నుఁదాల్చె బాల యెడఁద. ౩౩౪

అవ:— చెలికత్తె నాయికతో ననుచున్నది.

గీ. ఓచెలీ ! నీదుచనుల గోరొత్తులందుఁ
బొడమి జాఱెడు చెమ్మట బొట్లజాలు
పయిఁడిమొఁనూలి వ్రాలుము త్రియపుసరము
వలెనె మెఱయుచుఁ గనువిందు గొలుపుచుండె. ౩౮౭

అవ:— చెలికత్తె నాయికతో ననుచున్నది.

గీ. కలవు బహుభంగములు ; పెక్కు-గలవు రసము ;
లలవివర్తంబులును జాలఁ గలవు ; కలికి !
నదులయందును గులటాంగనా నయనములయు
గతులెఱుంగవు సరళవు గాన నీవు. ౩౮౮

అవ:— మానమును వహింపక యార్జవమును బూనిన తరుణితోఁ జెలికత్తె యనుచున్నది.

క. తరుణులకుఁ గఱపెగిరిసుత
సరసత; "దాక్షిణ్యమునను సౌభాగ్యము ద
బ్బరయనివామ్యముఁ బూనియ
నిరంతరముఁ గులుకుచుంటినే" ననియుఁదగఁ. ౩౮౯

అవ:— నాయిక చెలికత్తె నాయకునితో ననుచున్నది.

క. ననఁబోఁడిమొన్న మునిమా
పునఁ బేరఁటమునకు వచ్చిపోవునపుడు సం
దునఁబట్టి కౌఁగిలించితి
ననుంగుఁజెలి ! వచ్చిచూడు మద్దానివెతఁ. ౩౯౦

అవ— నాయకుఁడు నాయికతో ననుచున్నాఁడు.

క. తలవాంచి నవ్వు చెడనెడ
కలఁతిగఁ దాఁకియును దాఁక కరిగిన కొలఁదిన్

అవ:—మానవతియగు నాయికతోఁ జెలికత్తె యనుచున్నది.

క. కలికీ! వినునాపలుక
క్రౌలఁజక్కఁగఁదుడువుమిడుము కోరుచుల్ గ
న్నులఁ గాటుక; నొక్కటనీ
చెలువుఁడు గనునల్లకల్వచెందమ్మి జిగుల్. 383

అవ:—ఆపె విరహదుఃఖితయై నీ యాశ్రయమును గోరుచున్నదని నాయిక చెలికత్తెతో ననుచున్నది.

క. బలపపుసలాకవోలెను
వెలుకంబాటియుఁ గృశించివెలిఁగెడుమానె
చ్చెలిమిన్నఁగేలఁ దాఁకినఁ
జలించి నీయిచ్చఁబట్టి చరియించు సఖా! 384

అవ:—ఒకమిండని దూతి యొకతెతో ననుచున్నది.

క. కలికీ! యెచ్చటనీముదు
సలిపెనిమిటి దాఁపురించె జవ్వనివగు నీ
కలసిరికిలోభివలెఁ గ
న్నులఁబడఁగావంబడంగ నోచితివె? యిసీ! 385

అవ:— నాయకుఁడు వయస్యునితో ననుచున్నాఁడు.

ఆ. వె. జగడమాడి మాఱుశయ్యపైనిఁ బరుండి
కలికి, సకియకిటికికడకువచ్చి
దాని కథ నెఱింగి ధ్వనిఁజేసిజళిపింప
వచ్చిమెల్ల నాదుప్రక్కఁబండె. 386

